WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 212 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 28 జూలై 2025 | వెల : 2-00



## మద్యం స్కాంలో జగన్
## వేలకోట్లు దాచుకున్నారు


- మద్యం స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సక్రమమే
- ఏపీలో అనేక ప్రాంతాల్లో డెన్‌లు ఏర్పాటుచేసి వేలకోట్లు జగన్ అండ్ కో దాచుకున్నారు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ.200 కోట్లు అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అండ్ కో చేసిన లిక్కర్ స్కాం రూ.3500 కోట్లు
- మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు

స్వర్ణసాగరం తూర్పుగోదావరిజిల్లా

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో మద్యం పేరుతో సామాన్య ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. ఆదివారం చాగల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు గ్రామసభలో మంత్రి పయ్యావుల కేశవ్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన - మిగతా3లో

## తెలుగుజాతి ఎక్కడైనా
# వెలుగుజాతే

- జన్మభూమిని మరవొద్దు : చంద్రబాబు
- కర్మభూమిలో ఎదగండి..జన్మభూమి కోసమూ నిలవండి!
- సింగపూర్ గడ్డపై ప్రవాసులకు సీఎం పిలుపు
- 5 రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరిక
- సంప్రదాయబద్ధంగా తెలుగువారి స్వాగతం
- ఆయనకు, లోకేశ్‌కు మహిళల హారతులు
- నీతి, నిజాయితీలతో ఎదిగిన దేశం సింగపూర్
- అందుకే అమరావతిలో భాగస్వామిని చేశా
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దడం నా బాధ్యత
- ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వానికీ చెబుతాను
- పీ4కు సహకరించండి.. పెట్టుబడులతో రండి
- 'ప్రవాస' పరిశ్రమలకు ప్రోత్సాహం
- 'గ్లోబల్ ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ సెల్'ఏర్పాటుకు యోచన
- మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, థాయ్ నుంచీ సమావేశానికి వచ్చిన ప్రవాసులు





స్వర్ణసాగరం అమరావతి

విదేశాల్లో స్థిరపడి.. సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మర్చిపోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపిచ్చారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా ఆదివారం అక్కడి వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఓవిస్) డిజిటల్ క్యాంప్‌సలో జరిగిన 'తెలుగు దయాస్పోరా ఫ్రంసౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్నార్టీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్‌లలోని ప్రవాసాంధ్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారని తెలిపారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు వారి జీవితాలను మార్చాయని.. దాని ఫలితమే నేడు 120కిపైగా దేశాల్లో తెలుగు ప్రజలు ఉన్నారని చెప్పారు.చాలా దేశాల్లో స్థానికుల కంటే ఎక్కువగా తెలుగువారు సంపాదిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఉండే స్థానికుల కంటే మనవాళ్ల తలసరి ఆదాయం రెట్టింపు ఉందని చెప్పారు. సత్య నాదెళ్లలాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నారని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిని కాక ముందు ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కాలేజీలు సింగిల్ డిజిట్‌లో ఉండేవని.. - మిగతా3లో



### మాకు అంతా ఇక మంచే...
## మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్

- ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి.
- చాలాకాలం తర్వాత తాము కలుసుకున్నాం
- ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది



## దేశంలోనే పేద రైతు..

- వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ
- ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్
- ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు
- 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ



### ఆగస్టు 23 నాటికి సలహాలు,
## సూచనలు పంపండి

- ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే
- మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని
- ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయి
- అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణం

## వైతరణి ఉగ్రరూపం : వరద బెడద

- ఉప్పొంగుతున్న నదులు
- రాష్ట్రానికి వరద బెడద
- విస్తారంగా కురుస్తున్న వర్షాలు
- అంతకంతకూ పెరుగుతున్న నీటిమట్టం
- అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం



## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు

- సంచలనంగా టెస్ట్ తెలుగు రాష్ట్రాల్లో ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం
- సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా
- తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసుల దాడులు



### మన వాణిని బలంగా వినిపిద్దాం...
# ప్రజలను చైతన్యపరుద్దాం

- ఆగస్టు నెలాఖరికల్లా గ్రామస్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి
- మండల స్థాయి నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలి
- మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వైఎస్సార్సీపీని బలోపేతం చేద్దాం'
- బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల స్థాయిలో కూడా గ్రాండ్ సక్సెస్
- వారి ఫేక్ న్యూస్‌ను బలంగా తిప్పికొడదాం
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.



స్వర్ణసాగరం తాడేపల్లి

బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమానికి జిల్లా, నియోజవర్గ, మండల స్థాయి నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఇక ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో కూడా సక్సెస్ చేద్దామని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు(ఆదివారం, జూలై 27) వైఎస్సార్‌సీపీ నగర, మున్సిపల్ క్లస్టర్, మండల పార్టీ అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు సజ్జల,. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' ఆగస్టు నెలాఖరికల్లా గ్రామస్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి. మండల స్థాయి నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలి. మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేద్దాం' అని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. బాబు ష్యూరిటీ మోసం - మిగతా3లో

## తెలుగువారిని ప్రపంచ పటంలో
# నిలిపిన వ్యక్తి సిబిఎన్

- ఎన్ఆర్ఐలే ఏపీ బ్రాండ్ అంబాసిడర్లు
- 20లక్షల ఉద్యోగాలు మా నినాదం... మా విధానం
- 5ఏళ్లలో జరిగిన నష్టం వడ్డీతో సహా తీసుకొస్తాం
- సింగపూర్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్



స్వర్ణసాగరం అమరావతి

అయిదేళ్ల వైఎస్సార్ సిపి పాలనలో ఎపి ఎంతలా నాశనమైందో మీకు తెలుసు, పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు. చంద్రబాబు పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి. మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని మోదీ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబైలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు.

# వైతరణి ఉగ్రరూపం : వరద బెడద



**ఒడిశా, భువనేశ్వర్:** రాష్ట్రంలో వరదలతో నదులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల ప్రమాద సంకేతం దాటి తీర ప్రాంతాల్లో కట్టలను బలహీనపరుస్తున్నాయి. నదీతీర ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ప్రాణహాని జరగకుండా సమగ్ర యంత్రాంగం చురుకుగా పని చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ పేర్కొంది. ప్రధానంగా సువర్ణ రేఖ, వైతరణి, జలకా నదుల్లో వరద ఉధృతి విపరీతంగా కొనసాగుతోంది. ఈ నదుల్లో నీటిమట్టం పలు తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితికి మించి ఉంది. వైతరణి నది ఆనందపూర్, అఖుపొదా, జలకా నది మథాని తీరం, సువర్ణ రేఖ నది జంసోలా ఘాట్, రాజ్‌ఘాట్ తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల అంచనా.

### ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం

రాష్ట్రంలో వరద ముంపు పరిస్థితి తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితి నివారణ కోసం ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమైంది. నదుల్లో వరద పరిస్థితిని నియంత్రించడానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ ఖరారు చేసింది. అల్ప పీడనం కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో వివిధ నదుల నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. నదుల్లో నీటిమట్టం పెరుగుతున్నందున వరద ముంపు పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాఢి శనివారం విలేకరులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు వరద తాకిడి ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బాలాసోర్ జిల్లాలో 4 మండలాలు మళ్లీ ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు. వాటిలో బలియాపాల్, భోగొరాయ్, బొస్తా, జలేశ్వర్ ఉన్నాయి.

### నిరంతర నిఘా

ఉప్పొంగుతున్న నదీతీర ప్రాంతాల్లో పరిస్థితులపై అనుబంధ యంత్రాంగం నిరంతర నిఘా పెడుతోంది. రాష్ట్ర వరద విభాగం రాత్రింబవళ్లు చురుకుగా పని చేస్తుందని చంద్రశేఖర్ పాఢి తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లకు అప్రమత్తం చేశారు. జాజ్‌పూర్, భద్రక్ %-% బాలసోర్ జిల్లా కలెక్టర్లు నదీతీర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, క్షేత్రస్థాయిలో అనుబంధ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సువర్ణరేఖ, బుఢా'లంగ్, మహానది, బ్రాహ్మణి, వైతరణి వ్యవస్థ నుంచి చీఫ్ ఇంజినీర్లు, బేసిన్ మేనేజర్లు జిల్లా యంత్రాంగంతో సమన్వయ కార్యాచరణను పర్యవేక్షిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లను ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఉన్నతాధికారులు సువర్ణరేఖ బేసిన్, వైతరణి బేసిన్ పరిధిలో వారు క్షేత్రస్థాయిలో వరద నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. ఈ రెండు నదుల్లో నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటిన తర్వాత ఈ అధికారులను తరలించారు.

### వైతరణి ఉగ్రరూపం

భద్రక్ జిల్లా అఖుపొడా తీరంలో వైతరణి ఉగ్రరూపం దాల్చుతోంది. ఈ మేరకు కలెక్టర్ వరద హెచ్చరికను జారీ చేశారు. చాంద్‌బాలి, ధామ్‌నగర్‌లు తీవ్రంగా, భొండారి, పొఖొరి ప్రాంతాలు పాక్షికంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. నదీతీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మయూర్‌భంజ్ జిల్లాలో రాసగోవింద్‌పూర్, మోర్దా, షులియాపడా, చిత్రాడ్ మొదలైన ప్రాంతాల్లో ఎగువ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జలకా నది నీటిమట్టం పెరుగుతోంది. ఇటీవల ఈ ప్రాంతం వరదలకు గురై వందలాది హెక్టార్లలోని వరి పొలాలు నాశనమయ్యాయి. ఈ పరిస్థితి దిగజారకుంటే బొస్తా మండలంలో 8 పంచాయతీలు, సదర్ మండలంలో 2 పంచాయతీలు ప్రభావితం అవుతాయని భయపడుతున్నారు. వివిధ ప్రదేశాల్లో కరకట్టలు బలహీనంగా ఉండడంతో నదీతీర ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు.

## మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట..

# ఫేక్ వార్త ప్రచారమే కారణం!



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. హరిద్వార్ మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదం కారణంగా ఆరుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల ప్రకారం.. హరిద్వార్‌లోని మన్సాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అపశ్రుతి చోటు చేసుకుంది. శ్రావణమాసం, ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. జులై 23వ తేదీన మాస శివరాత్రి జలాభిషేకం తర్వాత, లక్షలాది మంది కన్వర్ యాత్రికులు, సామాన్య ప్రజలు ఇప్పటికే హరిద్వార్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో భక్తులు భారీ సంఖ్యలో అక్కడి చేరుకోవడంతో.. ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తొక్కిసలాట ఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (డీఎం) మయూర్ దీక్షిత్ మాట్లాడుతూ "విద్యుత్ తీగ తెగిపోయిందనే పుకారును ఎవరో వ్యాప్తి చేశారని ఫోటోలు, వీడియోల ద్వారా తెలిసింది. గాయపడిన వారు, మృతులు విద్యుత్ షాక్‌కు గురైనట్టు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ పుకారును ఎవరు వ్యాప్తి చేశారనే దానిపై దర్యాప్తు చేస్తాం. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించాం. సీసీటీవీ కెమెరాలు, ఇతర మార్గాలను పరిశీలిస్తాం. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు" అని తెలిపారు. మరోవైపు.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రగాఢ సానుభూతి తెలిపారు. "హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయ మార్గంలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. స్థానిక పోలీసులు, ఇతర సహాయక బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టాయి. స్థానిక యంత్రాంగంతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నాను. భక్తుల భద్రత కోసం మాతృదేవతను ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇక, శివాలిక్ కొండలపై 500 అడుగుల ఎత్తులో ఉన్న మానసాదేవి ఆలయం, హరిద్వార్‌లోని పంచ తీర్థాలలో ఒకటి. ఇది పాముల దేవత మా మానసా దేవి ఆలయం, పురాతన సిద్ధపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

## గుజరాత్‌లో భారీ వర్షాలు.. ఇళ్లలోకి వరదనీరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు గుజరాత్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. అహ్మదాబాద్ పటాన్‌లోని సిద్‌పూర్ పట్టణాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వరదలు పోటెత్తాయి. వరద చేరడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దాంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదలు, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు, టెలీకమ్యూనికేషన్‌కు అంతరాయం ఏర్పడింది.



## మాకు అంతా ఇక మంచే...

## మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్



**ముంబై:** మాతోశ్రీ నివాసానికి తన సోదరుడు రాజ్ ఠాక్రే వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం చాలా ఆనందంగా ఉందని శివసేన సుప్రీం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. తమ సోదరులిద్దరికీ భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్ధవ్ 65వ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసమైన మాతోశ్రీకి రాజ్ ఠాక్రే ఆదివారంనాడు వచ్చారు. ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి. సోదరుల ఇద్దరూ ఎంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు. అనంతరం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత తాము కలుకున్నామని, ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇక మంచి భవిష్యత్తు ఉంటుందని తాము అశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్ధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సోదరులిద్దరూ దివంగత బాల్‌ఠాక్రే చిత్తరువు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫోటోలు దిగారు. ఆ ఫోటను రాజ్ ఆ తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'నా పెద్ద సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు బాల్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీకి వెళ్లాను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

### దగ్గరవుతున్న రాజ్, ఉద్ధవ్

అవిభక్త శివసేనను 2006లో రాజ్‌థాకరే విడిచిపెట్టారు. ఆ తర్వాత ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. అయితే, ఇటీవల కాలంలో తమ మధ్య దూరాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు సోదరులిరువురూ చేస్తున్నారు. రాష్ట్ర స్కూళ్లలో మూడో భాషగా హిందీని ప్రవేశపెట్టే నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెనక్కి తీసుకుంది. ఇందుకోసం మొదట్నించీ గట్టి పట్టుతో ఉన్న ఠాక్రే సోదరులు ఈ సందర్భంగా నిర్వహించిన విక్టరీ ర్యాలీలో పాల్గొన్నారు. 'కలిసి ఉండేందుకే ఇద్దరూ కలిసాం' అని ఉద్ధవ్ ప్రకటించడం సోదరులిద్దరూ తిరిగి కలవనున్నారనే బలమైన సంకేతాలను ఇచ్చింది.

## దేశంలోనే పేద రైతు..



**భోపాల్:** ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది. కాగా, ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది. మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.

## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి..

## ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



**బెంగళూరు:** ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు. రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలపై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

# నైపుణ్యం ద్వారానేప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు

## నేతాజీ సుబ్బారెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 27

ప్రైవేట్ పాఠశాలలుమంచి నైపుణ్యాలతో నిర్వహించాలనీ . అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి అన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల పై పెట్టుకున్న నమ్మకాన్ని మనం నిరూపించాలని,. మన పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సాంకేతిక విద్యతో చక్కటి విద్యను అందించాలని . దానికై ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. నెల్లూరు జిల్లా అపస్మా ఈరోజు నెల్లూరులోని . అవెన్యూ సీనియర్ సెకండరీ స్కూల్ లోజరిగిన కరస్పాండెంట్స్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సూచనలు ఇచ్చారు. రాష్ట్రంలో 45 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు చదువుతున్నారని వారికి మనం అత్యున్నత స్థాయి పోదామని అందించడం కోసం మనం శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు. నెల్లూరు జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాదు నుంచి విచ్చేసిన బిఎన్ మూర్తి గారు పాఠశాల నిర్వహణలో మంచి . మెలుకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలకు సంబంధించిన న్యాయ సలహాలు విషయమై శ్రీ విజయ్ . హైకోర్టు అడ్వకేట్ కాకినాడ వారు,. అపస్మా లీగల్ అడ్వైజర్ కే నాగార్జున అడ్వకేట్ మరియు కరస్పాండెంట్ గుంతకల్లు కరస్పాండెంట్స్ కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 124 మంది జిల్లా మొత్తం నుండి కరస్పాండెంట్స్ పాలొన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వి రమణ రెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాద్రి,. జిల్లా ట్రెజరర్ కృష్ణారావు నెల్లూరు నగర అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ అభియాన్ సీఈఓ డాక్టర్ . ఫణి పవన్ శర్మ,. డెల్టా పబ్లికేషన్స్ . డైరెక్టర్ రాజు,. తదితరులు పాల్గొన్నారు.




# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు




ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 27

మండలంలోని పల్లిపాడుగాంధీ జి జసత్యాగ్రహ ఆశ్రమలో సర్వమత ప్రార్ధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా భయన.చిరంజీవి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు, ఆశ్రమ స్థల దాత పోనక.కనకమ్మ విగ్రహానికి గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించడం. కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దేహ ధారుఢ్యానికి మానసిక వికాసానికి యువతకు క్రీడలు అవసరం



## క్రీడాకారుల బహుమతి ప్రధానం లో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లికార్జున

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 27

దేహ దారుఢ్యానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని యువత దీనిపై దృష్టిసారించాలని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సేవాభిమాని విద్యావంతుడు యువకుడు దొడ్ల మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నరసాపురం ఎం వి.ఆర్.ఆర్ పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జునతో పాటు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. మార్నింగ్ స్టార్స్ యూత్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నరేష్, సురేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

# సత్యవేడు నియోజకవర్గ కూటమి కోర్డినేటర్ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన థామస్





స్వర్ణ సాగరం కె వి బి పురం:

సత్యవేడు నియోజకవర్గ కూటమి కోర్డినేటర్ శంకర్ రెడ్డి తో కేవిబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి.థామస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి కూటమి నాయకులను సమన్వయ పరచి సత్యవేడు నియోజకవర్గ ని అభివృద్ధి చెయ్యాలిని కోరడం జరిగింది. శంకర్ రెడ్డి స్పందిస్తూ సత్యవేడు నియోజకవర్గ న్ని అభివృద్ధికి తోడ్పాడతానని తెలియజేసారు.జనసేన పార్టీ కార్యదర్శి సతీష్ ,సిద్దు,పాపయ్య,విజయ్,రాజేష్ కలుసుకొన్నారు.

# 31న మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 27

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 31 నెల్లూరు పర్యటన సందర్భంగా మాజీ శాసనసభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నల్లపరెడ్డి నివాసం వద్ద స్థల పరిశీలన మరియు ఏర్పాట్లను పరిశీలించిన వై.యస్ జగన్ కార్యక్రమాల సమన్వయ కర్త, శాసన మండలి సభ్యులు, తలసిల రఘురాం ఆదివారం పరిశీలించారువైసీపీ శాసన మండలి సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ వైసీపీ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి , కోవూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ భాధిత విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్





కోట స్వర్ణసాగరం జులై 27

కోట మండలం కోటలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు శనివారం పి.ఈ.టీ మాస్టర్ సుభాన్ చేసిన ఘటన వలన ఇబ్బంది పడిన విద్యార్థినీలను ఆదివారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తో స్థానిక టీడీపీ నాయుకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,చిల్లకూరు దశరధరామి రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,షేక్ జలిల్ అహ్మద్ కలిసి హాస్టల్ వద్దకు చేరుకొని బాధిత పిల్లలను పరామర్శించి జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకొన్నారు. వార్డెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పిల్లలు తల్లితండ్రులు నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు పడే బాధలు,ఏడుపులు చూసి ఎమ్మెల్యే కళ్ళు చెమ్మగిల్లాయి.ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ దళిత పేద విద్యార్థినిలపై ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం అని అన్నారు.ఉపాధ్యాయులు అంటే అందరికీ గౌరవం,కానీ కొంత మంది ఉపాధ్యాయులు ఇలా చేయడం చాలా దారుణం అన్నారు.స్కూల్ యూనిఫార్మ్ వేసుకురాలేదని ఎస్సీ విద్యార్థినీల చేత గుంజిల్లు తీయించడం చాలా బాధాకరమని, ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి పి.ఈ.టీ మాస్టర్ సుభాన్ పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను సూచించారు.కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దారుణమైన సంఘటన జరిగితే ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు,స్టాఫ్ ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా,తప్పు చేసిన పి ఈ టి మా బాషా అలియాస్ సుభాన్ కు అండగా నిలిచారు.అంతేకాకుండా లెక్కల మాస్టర్ రవీంద్ర రెడ్డి పిల్లలుపై దౌర్జన్యం చేశారు.వెంటనే ఉన్నత అధికారులు వీరి పై చర్యలు తీసుకోని మంచి స్టాఫ్ ను నియమించాలని ఎమ్మెల్యే కోరారు.విద్యార్థినీల తల్లిదండ్రులుకు,తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా ఉంటామని మనోధైర్యం చెప్పి,తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ రెడ్డి,చిల్లకూరు దశరధరామిరెడ్డి,షేక్ జలీల్ అహ్మద్, తిరుమలశెట్టి కోటేశ్వరరావు,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# మన సాంప్రదాయాల సుగంధం సింగపూర్ గడ్డపై



ఐరాల ,జులై 27 స్వర్ణ సాగరం

మన తెలుగు సంస్కృతి మన సాంప్రదాయాల సుగంధం సింగపూర్ గడ్డపై పరిమళించండి ఐరాల మండల కన్వీనర్ జి .హరిబాబు నాయుడు. ఐరాల మండల అధ్యక్షుడు జి హరిబాబు నాయుడు మాట్లాడుతూ మానవీయతకు మారుపేరైన తెలుగుదనం అక్కడ ఉన్న మన బిడ్డల ఉదయాల్లోంచి పొంగి పొరలింది, హిందూపూర్ లో అడుగుపెట్టిన మన నాయకుడికి అక్కడి తెలుగు ప్రజలు తమ గుండెల నిండా ప్రేమను నింపుకొని ఘన స్వాగతం పలికారు, తరతరాల అనుబంధానికి ఆత్మీయతకు మన సంస్కృతి అద్దం పట్టిన అపూర్వ దృశ్యం ఆ దూర తీరంలో మన భాష మన సంస్కృతి సజీవంగా ఉన్నాయని చెప్పడానికి ఆ క్షణం ప్రతి తెలుగు గుండెను పులికింపజేసింది మన ఉనికిని మన ఐక్యతను మన గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఓ మధురానుభూతి కలుగుతుందని తెలియజేశారు.

# వినాయక స్వామి వారి పథకాలకు విరాళం



కాణిపాకం, జులై 27 స్వర్ణ సాగరం

స్వామివారి వివిధ పథకాలకు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న వివిధ పథకాలకు విరాళం,స్వామివారి నిత్య అన్నదానాకి 2,01,116, రూపాయలు డిడిని కృష్ణమోహన్, పార్థసారథి నాయుడు, స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్ కి 1,00,016, రూపాయలు దాత పుష్పలత శివప్రసాద్ బెంగళూర్ వాస్తవ్యులు, అలా అధికారులకు అందజేశారు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి ఆశీర్వాద మండపంలో వేల పండితులచే ఆశీర్వాదం చేయించి అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదా లను అందజేసిన సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# ఏపీటీఎఫ్ తొట్టంబేడు మండల నూతన కమిటీ ఎన్నికలు,










స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజ కవర్గం తొట్టంబేడు మండల ంలోని తిరుపతి, శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) తొట్టంబేడు మండల శాఖ నూతన కమిటీ ఎన్నికలు శ్రీకాళహస్తి లోని ఏపీటీఎఫ్ జిల్లా కార్యాల యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలు ఆర్. గోపాల్ మరియు కె. వెంకటాద్రి ఎన్నికల అధికారుల పర్యవేక్ష ణలో జరిగాయి.ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ

సభ్యులు:–అధ్యక్షుడు: టి. రామదాసు,ప్రధాన కార్యదర్శి: కె. ఉదయ్ కుమార్,గౌరవాధ్యక్షుడు: జి. యుగంధర్,గౌరవ సలహాదారు: బి.యన్. మునిరాజా

ఉపాధ్యక్షులు:–పీవీ సుబ్రహ్మణ్యం రెడ్డి ,పీ. పెరుమాళ్

కార్యదర్శులు:–ఓ. ప్రసాద్, సి. భాస్కర్,డి. వెంకటయ్య

జిల్లా కౌన్సిలర్లు:–కె.యం.వి. కృష్ణయ్య (శివ) ,ఈ. జయ కుమార్ ,కె. మునీశ్వర్ రెడ్డి పి. చంద్రశేఖర్ ,బి. మురళీకృష్ణ

ఆడిట్ కమిటీ:–కన్వీనర్: కె. బాలసుబ్రమణ్యం ,సభ్యులు: శోభనాచలం, జి. షణ్ముగం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పర్యవేక్షణ అధికారి కె. వెంకటాద్రి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు టి. రామదాసు, ప్రధాన కార్యదర్శి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ –“ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మేము నిరంతరం అందుబాటులో ఉంటాం. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం మా శక్తివంచన లేకుండా పాటుపడతాం” అని హామీ ఇచ్చారు.

## మిట్ట వడ్డిపల్లి గ్రామంలో అంకమ్మ తల్లి పొంగళ్ళు



స్వర్ణసాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం మిట్ట వడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ దేవత అంకమ్మ తల్లికి గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఏడు బావెలు నుండి పవిత్రమైన గంగాజలం రాగి బిందెలతో తెచ్చి,అంకమ్మ తల్లికి అభిషేకం చేసి,పొంగళ్ళు పెట్టి,గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని,ఈసారి వర్షాలు బాగా కురవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిట్టవడ్డి పల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లిని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పులకింటి రామారావు,పులకింటి పెద్ద మునయ్య,తిరుపతి పెంచలయ్య,తిరుపతి కోటేశ్వరరావు,తమ్మిశెట్టి రమేష్,తమ్మిశెట్టి శ్రీనివాసులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జోరుగా.... హుషారుగా....ఆదివారం





కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27

కనిగిరి పట్టణంలోని కాకి పిచ్చుక పాఠశాలలో చిన్నారులు ఆదివారం ఆటలాడి పాటలు పాడి ఉత్సాహంగా హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ చిన్నారులచే పులి మేక ఆట, ధ్యానం, యోగ చేయించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం పరమానందయ్య శిష్యుల కథ, కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు అనే కథలను బోధించి అందులోని నీతిని చిన్నారులకు వివరించినారు. అమెరికాలోని కాలిఫోర్నియా నందు గల బనానా మ్యూజియంను అందులో గల 20,000 రకాల బనానా రూపంలో ఉండే వస్తువులను ప్రొజెక్టర్ సహాయంతో చూపించినారు. ఈ మ్యూజియం గిన్నిస్ బుక్ రికార్డులలో నిలిచిందని చిన్నారులకు తెలియజేసినారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులను బహుమతులు అందజేసి వారిని అభినందించినారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## వెలిగండ్ల మండల వైసీపీ యూత్ అధ్యక్షుడిగా తాతపూడి సురేష్



దద్దాల,గుంటకకు కృతజ్ఞతలు తెలుపుతున్న సురేష్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27



వెలిగండ్ల మండల వైఎస్సార్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా వెలిగండ్ల యువ సర్పంచి తాతపూడి సురేష్ బాబుని వైయస్సార్ పార్టీ నియమించడం జరిగింది. ఆదివారం కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డిని కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తాతపూడి సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పార్లమెంటు ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి మండల వైయస్సార్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు మండలంలో వైయస్సార్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# కేబిపల్లి లో సూపరిపాలనలో తొలి అడుగు

స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి




దక్కిలి మండలం పాతనాలపాడు ఎస్సీ కాలనీలో ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ చిగురుపాటి కిరణ్ ఆధ్వర్యంలో సూపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.ఆయన ఇతర టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికెళ్ళి జనాలకు ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలిపే కరపత్రాలను అందజేశారు.వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామక్రిష్ణ ఆదేశాలతో దక్కిలి మండల తెలుగుదేశం అధ్యక్షుడు పొలంరెడ్డి కోటేశ్వరరెడ్డి సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిరణ్ మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ఏర్పడి ఏడాది కాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలుచేశా రన్నారు.పెన్షన్ ను పెంచి పంపిణీ చేస్తున్నామని,కుటుంబంలో చదువుతున్న ప్రతిఒక్కరికి తల్లికివందన పథకం ద్వారా నగదు ఇచ్చామని, మెగా డియస్సి అమలుచేస్తున్నామని,మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేశామని,ఈ నెలలో రైతులకు అన్నదాతసుఖీభవ ద్వారా నగదు అంద జేయనున్నామని,ఆగస్టు నెలలో మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించను న్నామని,ఆయన ప్రజలకు వివరించారు.అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించామన్నారు, వెంకటగిరి నియోజకవర్గంలో శాసనసభ్యులు కురుగొండ్ల రామక్రిష్ణ అనేక నిధులు సాధించి అభివృద్ధిని పరుగులు తీయుస్తున్నారని ఆయన వివరించారు.రానున్న నాలుగేళ్లలో వెంకటగిరి నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది అని కిరణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థినీలకు అండగా పలు దళిత సంఘాలు,బీజేపీ నాయకులు

కోట స్వర్ణసాగరం జూలై 27





కోట మండలం కోటలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం చోటు చేసుకున్న దళిత విద్యార్థినిలను హింసించిన ఘటనపై ఆదివారం ఎస్సీ హాస్టల్ వద్దకు పలు దళిత సంఘాలు బహుజన ఐక్యవేదిక, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు,కోట మండల బిజెపి నాయకులు హాస్టల్ వద్దకు చేరుకుని విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని బాధిత విద్యార్థినులకు మద్దతు ఇచ్చి దళిత విద్యార్థినిలను హింసించిన పి.ఈ.టి మాస్టర్ మాభాష (సుభాన్)ను విధులనుండి తొలగించి,అతనిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు తీస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత విద్యార్థినిలపై వివక్షత చూపిన పి ఈ టి మాస్టర్ సుభాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పనబాక కోటేశ్వరరావు,సురేష్,అంబరీష బందిల రంగనాథ్,ఆరవ పార్వతయ్య, మీజూరు మాధవ్,దాసరి అశోక్ కాంబ్లె, పంట్రంగం వసంత్,అట్రాసిటీ సభ్యులు సురేంద్రబాబు,తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత కనిగిరి గా తీర్చి దిద్దుతామ్






కనిగిరి స్వర్ణ సాగరం జూలై 27

కనిగిరి పురపాలకసంఘం ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని మునిసిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పురపాలకసంఘం పరిధిలో ఒంగోలు బస్టాండ్, తీగలగొంది, పామూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని చికెన్, మాంసం దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల గురించి అవగాహన కార్యక్రమమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకై వ్యాపారులు తమ వంతు పాత్ర వహించాలని కోరారు. దుకాణదారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్గించారు. మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పట్టణంలోని కిరాణ షాపులు, కూరగాయలు, మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని సూచించారు. మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు బదులు టిఫిన్ భాక్స్ లు తెచ్చుకున్న వారికి కేజి చికెన్ 5 రూపాయలు, మటన్ కు 10 రూపాయలు బోర్డులు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా టిఫిన్ బాక్స్ లలో మాంసం తీసుకెళ్లడం శుభపరిణామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తుంబకుప్పంలో కత్తిపోటుతో గాయపడిన రాముని పరామర్శించిన ఎన్నారై విక్రమ్

బంగారుపాళ్యం స్వర్ణ సాగరం .జూలై 27



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం పంచాయతీ హెచ్ డబ్ల్యు నందు అహ్మద్ బాషా చేతిలో కత్తి దాడిలో గాయపడిన రాముని ఆదివారం ఎన్ఆర్ఐ ఎన్ పీ విక్రమ్ తుంబకుప్పం తన స్వగృహంలో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎన్ పీ విక్రమ్ తనవంతు రాముకి సహాయం అందించారు. టిడిపి పార్టీ తమను అన్ని విధాల అండగా ఉంటుందని ఎన్ పీ విక్రమ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ , చిన్నయ్య ,కరిడివారి పల్లి అభి,బాబుజి స్థానిక కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.అన్ని విధాలుగా సహకరించినందుకు ఎన్. పి. విక్రమ్ కి గ్రామస్తుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యలపై టీ జే ఏ ఎప్పటికప్పుడు స్పందిస్తుంది






ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్

స్వర్ణసాగరం ఖమ్మం జిల్లా జూలై / 27

జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళో ద్దని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కాన్ఫరెన్సర్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల మాట్లాడుతూ వార్త సేకరణలో ఎవరి ప్రయివసికి విఘాతం కల్గించరాధన్నారు.జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై ప్రభుత్వనికి విజ్ఞపణలు ఇచ్చామన్నారు.చిన్న పత్రికల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.అర్హతగల జర్నలిస్టులకు యాక్రిడిటేషన్ లు అందేలా చూడాలని టీ జే ఏ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు ప్రభుతాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై టీ జే ఏ ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్ట రాయితీ జర్నలిస్టు రైల్వే పాస్ ల పునరుద్దరణకోసం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తున్నాం అని, ఇప్పటికే అనేక సార్లు కేంద్ర మంత్రులు, ఎంపీల దృష్టికి తీసుకెళ్లినట్లు జాతీయ జర్నలిస్ట్ సంఘం(ఎన్ యూ జే(ఐ). ఉపాధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ అన్నారు. రాజకీయ వార్తలు రాసేటప్పుడు అలోచించి రాయాలని, అలాగే పని చేసే పత్రికలకు కేంద్ర ప్రభుత్వ అనుమతి(ఆర్ ఎన్ ఐ )పీ ఆర్ ఐ లాంటి అనుమతులు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. అక్రిడిటేషన్ వున్నవారే జర్నలిస్టులు అనుకోవద్దు, కేంద్ర ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న అన్ని పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్ లు ఇచ్చిన గుర్తింపు కార్డు వున్నవారు కూడా జర్నలిస్టులే అని అన్నారు. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ... ప్రజా సమస్యలపై పోరు చేసే ప్రతీ జర్నలిస్ట్ కు మంచి గుర్తింపు ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ జిల్లా కమిటీలతో పాటు,జర్నలిస్టులకు సంబంధించిన ప్రతీ కమిటీలో టీ జే ఏ ను వేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేసారు.జర్నలిస్టులపై దాడులు సరైంది కాదన్నారు.ప్రభుత్వలు ఈ విషయంలో కఠిన చట్టాలు చేయాలన్నారు.ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై 9తీర్మాణాలు చేసి ఏమోదించారు. సమావేశంలో టీజేఏ రాష్ట్ర కార్యదర్శి ఎంఆర్.గౌరీ, ఉపాధ్యక్షులు ఖాసీమ్,కార్యక్రమం నిర్వాహక కార్యదర్శులు ఖలీల్ హమ్మద్,నసీర్ ఖాద్రి,కోశాధికారి మహమ్మద్ మహమూద్ అలీ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వివిధ జిల్లాల నుండి వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI No : APTEL/2020/15905
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పీ.ఈ.టి మాస్టర్ సుభాన్ ను డిస్మిస్ చేయాలి

## వైసిపి విద్యార్థి సంఘం నాయకులు

**కోట స్వర్ణసాగరం జులై 27**

కోట బాలికల హైస్కూల్ పీఈటి ఉపాధ్యాయుడు సుభాన్ ను డిస్మిస్ చేయాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్రీత్ రెడ్డి,గూడూరు వైసిపి విద్యార్థి విభాగం నాయకుడు గార వంశీ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల జాయింట్ సెక్రెటరీ పాముల సురేంద్ర తదితరులు డిమాండ్ చేశారు.కోట పట్టణంలోని హైస్కూల్ నందు శనివారం వైట్ యూనిఫాం ధరించలేదని విద్యార్థినుల పల్ల వ్యాయామ ఉపాధ్యాయుడు దురుసుగా ప్రవర్తించి ఒక్కో విద్యార్థిని చేత 150 గుంజిళ్లు తీయించగా అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కోట పట్టణంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆదివారం పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ నందు విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా ప్రవర్తించిన పీఈటీ ఉపాధ్యాయుడు సుభాన్ ను సస్పెండ్ చేయడంతో పాటు పూర్తిగా విధుల నుండి తొలగించే విధంగా డిస్మిస్ చేసే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఘటన జరిగిన సమయంలో పాఠశాల హెచ్ఎం వెంటనే స్పందించక పోవడం దారుణం అన్నారు. అమానుష ఘటన వెలుగులోకి రాకుండా గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించారని వైసీపీ విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంబేటి గిరి,తిన్నెలపూడి సర్పంచ్ కర్లపూడి పెంచలయ్య,కోట మండల బీసీ సెల్ నాయకులు గంప కోటేశ్వరరావు,మధు,వెంకీ,కార్తీక్ ప్రతాప్,హరికృష్ణ, శివశంకర్,సుబ్బారావు, పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ నిస్వార్థ నాయకుల ఆత్మీయ సమావేశం



## ప్రజాదరనే లక్ష్యంగా కొనసాగనున్న నాయకుల పని తీరు

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 27**

రేణిగుంట మండలంలోని గ్రామ గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతం చేయడమే ధ్యేయమని జనసేన పార్టీ మండలాధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు స్పష్టం చేశారు. పట్టణంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ గ్రామాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. పవనన్న అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తా మన్నారు. పవనన్న ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అనురాధ, దేవళం జగదీష్, లోకేష్, త్యాగరాజులు, పార్థసారథి, తోట ముఖేష్, వార్డ్ మెంబర్ మహబూబ్ బాషా, సతీష్, ఆకుల తిలక్, దీన దయాల్, గాలి ధనుష్, రవి కుమార్ జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బొజ్జల కుటుంబంపై నిరాధార ఆరోపణలు

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**



శిలాఫలకాలను ధ్వంసం చేసే సంస్కృతి బొజ్జల కుటుంబానికి ఎన్నడూ లేదు. మూడు రోజుల క్రితం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మా శిలాఫలకాలను ధ్వంసం చేసి, ఎత్తుకెళ్లి, దాచిపెట్టి, వాటిని కనిపించకుండా చేశారని ఆరోపిస్తూ ఆవేశపూరిత వ్యాఖ్యలు చేశారు. గత వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వ హయాంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు సంబం ధించిన వందలాది శిలాఫలకాలను మీరు ధ్వంసం చేశారని, దానికి సంబంధించిన ఆధారాలు మా వద్ద ఉన్నాయని తెలియజేస్తున్నాము. గతంలో విజ్ఞానగిరి కొండపై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా శిలాఫలకాలను తాత్కాలికంగా తొలగించి పక్కన ఉంచడం జరిగింది. దాని వెనుక వేరే ఉద్దేశ్యమేమీ లేదు. రెండవది, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మీ శిలాఫలకంపై ఉన్న కొక్కీలు ఊడిపోవడంతో, వాటి స్థానంలో కొత్త కొక్కీలు అమర్చాలని శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. శిలాఫలకాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో కాదు. కానీ మీరు దానిని పెద్ద వివాదంగా మార్చారు. మా కార్యకర్తలు మీ శిలాఫలకాలను ధ్వంసం చేసే ఉద్దేశ్యంతో ఉంటే, నేటికి శ్రీకాళహస్తిలో ఒక్క శిలాఫలకం కూడా మిగిలి ఉండేది కాదు. అది మా సంస్కృతి కాదు. మాకు మార్గదర్శకులు, కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి , ఆయన తనయుడు ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాకు క్రమశిక్షణ, మంచి నడవడిక నేర్పించారు. శిలాఫలకాలను ధ్వంసం చేసే సంస్కృతిని మాకు నేర్పించలేదు. ఎక్కడైనా పొరపాటు జరిగితే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని కూడా ఆయన మాకు గట్టిగా హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో బొజ్జల కుటుంబంపై నిందలు వేయడం సరికాదు. మాజీ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి తమ వ్యాఖ్యలను నియంత్రించుకుంటే మంచిది.

# బాబు సూరి టి మోసం గ్యారెంటీ





**స్వర్ణసాగరం తవణంపల్లి జూలై-27**

తవణంపల్లి మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ భవనం పైన వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ హరి రెడ్డి ఆధ్వర్యంలో బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ మండల నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ వాగ్దానాల్లో ప్రజలకు హామీలు అమలుచేయడం లేదని, బాబు సూరిటి మోసం గ్యారెంటీగా అనుసరిస్తున్నారని దీనినే వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్థాయిలో పంచాయతీ స్థాయిలో తీసుకువెళ్లాలని, సూపర్ సిక్స్ పథకాల మోసమును ప్రతి ఒక్కరికి తెలపాలని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించినారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ సిద్దంపల్లి హరి రెడ్డి, బాబు రెడ్డి, కిషోర్ రెడ్డి మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోట బాలికల పాఠశాలలో అమానుష ఘటనపై టిఎన్ఎస్ఎఫ్ తీవ్ర ఖండన

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**






కోట బాలికల పాఠశాలలో విద్యార్థినులపై జరిగిన అమానుష ఘటనను తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) తీవ్రంగా ఖండించింది. కోట, (జూలై 27): గూడూరు నియోజకవర్గంలోని కోట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులపై జరిగిన ఈ దుర్ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ కోరారు.ఆదివారం నాడు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్న హేమంత్ రాయల్, బాధితులైన విద్యార్థినులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పాఠశాలలో 60 మంది విద్యార్థినులను విచక్షణారహితంగా 100 గుంజీలు తీయించిన పీఈటి సుభాన్ ను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలని డీఈఓ కి ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి విక్రమ్, హాస్టల్ వార్డెన్ లతో మాట్లాడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. “విద్యార్థినులు నొప్పితో బాధపడుతుంటే ప్రధానోపాధ్యాయురాలు భారతి, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, వారిపై చర్యలు తీసుకోవాలి” అని హేమంత్ అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించిన హేమంత్, “విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి ప్రవర్తన కలిగిన అధ్యాపకులపై కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా విద్యాశాఖ అధికారులు సూచనలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆసనాపురం వెంకటేష్, నవీన్, విష్ణు, సీను, ప్రశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# లారీ బైక్ ఢీ - గుర్తు తెలీయని వ్యక్తి మృతి

## గుత్తివారిపల్లి గ్రామ సమీపంలో దుర్ఘటన

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 27**





రేణిగుంట మండలం, శ్రీకాళహస్తి మార్గాన గుత్తివారిపల్లి గ్రామం సమీపంలో ఆదివారం నాడు మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో బైక్ లారీ ని గుద్దటంతో యాక్షిడెంట్ చోటుచేసుకున్నది. కేఏ34 సీ 5599 నంబర్ గల లారీను డ్రైవర్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడపడం వల్ల ఎదురుగా వస్తున్న టీ ఎస్ 07 జీ ఎం 0156 నంబర్ గల మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న గుర్తుతెలియని సుమారు 30 సంవత్సరాలు వయస్సుగల వ్యక్తి తలకు తీవ్రంగా గాయమైన కారణంగా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తిరుపతి ఎస్ వీ మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ సంఘటనపై రేణిగుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలిసిన వారు, పట్టణ పోలీస్ అధికారులైన సీఐ ఎస్ జయచంద్ర, సెల్ నం:9491074540 మరియు ఎస్ ఐ పీ అరుణ్ కుమార్ రెడ్డి, సెల్ నం: 9440796765 కి తెలపవలసిందిగా పోలీస్ అధికారులు తెలిపారు

# కార్గిల్ విజయ్ దివస్ 26వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మాజీ సైనికులు,

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి రూరల్,**









శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి రూరల్ లోని 1999లో పాకిస్తాన్ సైన్యం ఆక్రమించిన కార్గిల్ పర్వత శిఖరాలను భారత సైన్యం విజయవంతంగా వెనక్కి తరిమి వేసిన ఘనతకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న నిర్వహించే కార్గిల్ విజయ్ దివస్ ఈ ఏడాది 26వ వార్షికోత్సవంగా శ్రీకాళహస్తిలోని కార్గిల్ సెంటరులో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మాజీ సైనికుడు పులి శ్రీకాంత్ మరియు అడ్వకేట్ పులి పుష్పలత ఆధ్వర్యం వహించగా, ప్రధాన అతిథులుగా రూరల్ ఎస్సై నరసింహారావు, ట్రాఫిక్ ఎస్సై గోవింద్, జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి, గరికపాటి చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.మాజీ సైనికులు, పాఠశాల విద్యార్థులు కలిసి దేశ రక్షణకై ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ సైనికులను ఘనంగా సత్కరించగా, విద్యార్థులకు నోట్ బుక్లు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సైనికుల సతీమణులకు చీరల పంపిణీ కూడా కార్యక్రమంలో భాగంగా జరిగింది.ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ మాట్లాడుతూ :–ః “భారత దేశ చరిత్రలో కార్గిల్ విజయానికి విశిష్ట స్థానం ఉంది. సుమారు 60 రోజుల పాటు సాగిన ఆ యుద్ధంలో 500 మందికి పైగా సైనికులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగమే దేశ భద్రతకు పునాది.”అలాగే, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సైన్యం ప్రపంచంలోని అత్యుత్తమ బలగంగా ఎదుగుతోందని అన్నారు.రూరల్ ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ :–ః “దేశ ప్రజల రక్షణకు ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లే భారత సైన్యానికి ఆదర్శం.”

జనసేన నాయకులు కొట్టే సాయి మాట్లాడుతూ :–

ః “ఆపరేషన్ సింధూర్ పేరున పాకిస్తాన్‌ను తడిసి ముద్ద చేసిన పోరాటం ఇప్పటికీ గుర్తుండిపోతుంది.”

ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సుబ్బారెడ్డి, కిషోర్ నాయుడు, సుధాకర్, పైనీ శెట్టి, జూనియర్ అడ్వకేట్ గణేష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, యువ నాయకులు కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు మండలాల్లో..చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సుడిగాలి పర్యటన...

## మంత్రి, ఎమ్మెల్యేలు, తెలుగు తమ్ముళ్లతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు

## ప్రసాదరావుకు బ్రహ్మరథం పట్టిన టీడీపీ శ్రేణులు, పల్లె ప్రాంతాల ప్రజలు

నగిరి ( శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం: ( జూలై 27)

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు...చిత్తూరు పార్లమెంటు పరిధిలోని తొమ్మిది మండలాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. 27 వ తేదీ ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలు దేరి 08–00 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్ తో కలిసి, చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, పద్మావతిపురంలోని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి, స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసానికి చేరుకున్నారు. అక్కడికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సి.ఆర్.రాజన్ కు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సాదర స్వాగతం పలికారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసంలో కాసేపు సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు...నగరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలో తొలి అడుగు వంటి పలు తాజా అంశాల పై చర్చించుకున్నారు. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు పరచిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, నగరి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిద్దామని నిర్ణయించుకున్నారు.

### టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

తిరుపతి నుంచి నగిరి నియోజకవర్గం,నింద్ర మండలం, ఉరూరు పేట గ్రామానికి చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కు నింద్ర మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.., బాణాసంచా, గజ మాలలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ సంతాప సభ నేపథ్యంలో.., ఆయన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, అంజలి ఘటించారు. అలాగే రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించి, ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. టిడిపి శ్రేణులు కూడా చంద్ర ప్రసాద్ బాటలో నడిచి నింద్ర మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

### ఉరూరు పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

నగరి నియోజకవర్గం, నింద్ర మండలం, ఉరూరు పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ ఎన్ టి రామారావు కాంస్య విగ్రహాన్ని , జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై .. ఆవిష్కరించారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యుగపురుషుడు నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహానుభావుని స్పూర్తితో ప్రజాసేవకు అంకితమై.., ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని వారు నినదించారు.

### సుడిగాలి పర్యటన చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

నింద్ర మండలం నుంచి ప్రారంభమైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సుడిగాలి పర్యటన .., నగరి, పుత్తూరు, కార్వేటి నగరం, జీడి నెల్లూరు, ఎస్.ఆర్ పురం, పెనుమూరు, పాకాల మండలాలలో కొనసాగింది. ఈ క్రమంలో యస్.ఆర్.పురం మండలం, పిల్లి గుండ్ల గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. అక్కడ కాసేపు పార్టీ శ్రేణులతో సమావేశమై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు.



### ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ఇటీవల చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నానికి మాతృ వియోగం కలిగిన విషయం విదితమే....ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. పాకాల మండలం, పులివర్తి వారి పల్లిలోని నాని నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పి.., పార్టీ అధినాయకత్వంతో పాటు తామంతా అండగా ఉంటామని నానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు భరోసానిచ్చారు. అనంతరం నాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మి భారతి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. అలాగే ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

2025 జూన్ నెల 26 తేది చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ గంధం నేని రమేష్ చంద్ర ప్రసాద్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు నింద్ర మండలంలోని ఉరూరు పేట గ్రామం నందు ఆయనకు సంతాపం తెలియజేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన పార్టీకి చేసిన సేవలను స్మరించుకొని వారి సొంత గ్రామంలో తండ్రి కోరిక మేరకు ఆయన కుమారుడు గారు ఉరూరు పేట గ్రామం నందు ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ఈరోజు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి గారు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గు మల్ల ప్రసాదరావు గారు, నగరి నియోజవర్గం ఎమ్మెల్యే భాను ప్రకాష్ గారి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ వీరందరి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర చాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ , చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నింద్ర మండలం టిడిపి నేత గంధమనేని రాజేష్ , తెలుగు దేశం పార్టీ నాయకులు రాజశేఖర్ నాయుడు, జయచంద్ర నాయుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సునీల్, శ్రీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సూపర్ సిక్స్ అమలు వైఫల్యాలను ప్రజలు గమనించాలి

.స్వర్ణసాగరం తవణంపల్లి జూలై–27

తవణంపల్లి మండల కేంద్రంలోని సప్తపరి గ్రామీణ బ్యాంక్ భవనములోని మిద్దె పైన బాబు షూరిటీ..మోసం గ్యారంటీ. రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో అనే కార్యక్రమం పైన వైసిపి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అలాగే జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి తెలిపారు.

అనంతరం చంద్రబాబు ఎన్నికల ముందు తప్పుడు హామీలతో మేనిఫెస్టో తో ప్రజలను మోసం చేశారని అందులో భాగంగా సూపర్ సిక్స్ అని ప్రజలను నమ్మించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అని చెప్పి సంతకాలతో కూడిన బాండును ప్రజలకు ఇచ్చి నమ్మబలికారని అయినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కొత్త రాజ్యాంగంతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి మేనిఫెస్టో పథకాలను అడిగే వారిపై దౌర్జన్యాల గురిచేస్తూ కేసులు పెడుతూ గురి చేస్తున్నారని తెలిపారు.

చంద్రబాబు అబద్ధపు హామీలతో ప్రవేశపెట్టిన



మేనిఫెస్టోను కూటమి ప్రభుత్వం నెరవేర్చలేని పరిస్థితిలో ఉందని విఫలమైందని ప్రజలు విశ్వాసం కోల్పోయారని తెలిపారు. రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో.. ఈ కార్యక్రమాన్ని మండలంలోని పంచాయతీ వారిగా గ్రామస్థాయిలో వైసిపి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వారి దగ్గర ఉన్న మొబైల్ తో క్యూఆర్ కోడ్ తో స్కాన్ చేస్తే బాబు షూరిటీ..మోసం గ్యారంటీ..అనే మేనిఫెస్టో కనిపిస్తుందని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి తెలియజేయాలని తెలిపారు.అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలియజేయాలని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదని ప్రతి ఒక్కరు తెలుసుకొని ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చూడాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య నాయకులు పాల్గొనకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి పార్టీ బలోపేతానికి నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని ఈ రాష్ట్రాన్ని ప్రజల్ని నమ్ముకున్న జగనన్నకు తోడుగా నిలవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఎవరికి పదవి శాశ్వతం కాదని నాయకులుగా విశ్వాసం కలిగి ఉండాలని నేడు రేపు పార్టీకి ఎల్లప్పుడు ఒకే రీతిగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేసి ముందుకు తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధంపల్లి హరి రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ బాబు రెడ్డి, సంతపల్లి ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిద్దేశ్వర రెడ్డి, యుగంధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి దారి కబ్జాపై రెవెన్యూ అధికారులు స్పందించాలి...



## -బాధితురాలు నీలమ్మ 100 ఫిర్యాదు

శ్రీ రంగరాజపురం: స్వర్ణసాగరం: (జూలై 26)

బండి దారి కబ్జా చేసిన వ్యక్తిని అడ్డుకోవాలని బాధిత మహిళ 100 ఫిర్యాదు చేసి తమ గోడుని ఎల్లబోసుకు ంది. శ్రీరంగరాజపురం మండలం పివిపురం గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 282 /0.38 సెంట్ల ప్రభుత్వ భూమి బండి దారి ఉంది. ఈ దారిలో సంబంధిత గ్రామస్తులు రాకపోకలు సాగించి వ్యవసాయం చేసుకునేవారు. ఈ గ్రామానికి చెందిన ఒక టిడిపి నాయకుడు బండి దారిని ఎంచక్కా కబ్జా చేసి కంచ వేయడానికి సిద్ధపడ్డాడు. ఇదే విషయమై ఈ గ్రామానికి చెందిన నీలమ్మ బండి దారి కబ్జాను అడ్డుకొని న్యాయం చేయాలని రెవిన్యూ పోలీస్ శాఖను ఆశ్రయించింది. తదనంతరం పోలీస్ శాఖ కబ్జా చేసిన ప్రాంతానికి వెళ్లి గొడవలు సద్దమని చేసి, కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చారు. అనంతరం ఇరువురు దీనికి అంగీకరించారు.

# కొత్తపాలెం గ్రామంలో జయభారత్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 27

మండలంలోని కొత్తపాలెం గ్రామంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవతో, చేవూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెల్లూరు జయ భారత్ హాస్పిటల్ ఆధ్వర్యంల ఉచిత వైద్య సేవలు నిర్వహించారు దీనికి గ్రామ ప్రజలు అందరు విచ్చేసి విజయవంతం చేశారు

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన సీఐ జయచంద్ర

## కార్యక్రమంలో పాల్గొన్న నూతన ట్రైనింగ్ ఎస్ఐ బి.స్వాతి

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 27

రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు మరియు బ్యాడ్ క్యారెక్టర్ వ్యక్తులపై పోలీస్ విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ ఎస్.జయచంద్ర నేతృత్వంలో ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జయచంద్ర మాట్లాడుతూ, నేరాలలో పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తద్వారా శిక్షలు విధించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. నేరచరిత్ర గల



వారు ఇకపై క్రమశిక్షణతో మెలగాలి, సామాజిక విలువలను గుర్తించి జీవనశైలిని మార్చుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కొనసాగేందుకు పోలీస్ విభాగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, తప్పిదం చేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు.



## కింగ్‌డమ్‌పై రష్మిక ట్వీట్.. ముద్దు పేరుతో విజయ్ దేవరకొండ రిప్లై!

గతేడాది పుష్ప-2తో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ ఏడాది కూడా ఛావా మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టేసింది. వరుస సినిమాలతో రష్మిక దూసుకెళ్తోంది. ఇటీవలే కుబేరా మూవీతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే ఆమె నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఆ తర్వాత లేడీ ఓరియంటెడ్ మూవీలో కనిపించనుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే శ్రీవల్లికి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌పై చాలాసార్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్‌తో జంటగా నటించిన డియర్ కామ్రేడ్ మూవీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో మరోసారి ఈ జంట డేటింగ్ గురించి చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రష్మిక.. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రాన్ని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కింగ్‌డమ్ ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ పోస్ట్ చేయగా.. ఆ ట్వీట్‌కు రిప్లై ఇచ్చింది. ఈ నెల 31వ తేదీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.. ఆ రోజు విజయ్ దేవరకొండ ఫైర్ చూడాలని ఉందంటూ పోస్ట్ చేసింది. గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్, విజయ్ దేవరకొండతో పాటు ముగ్గురు జీనియస్‌లు కలిసి సృష్టించిన చిత్రం కోసం ఎంతో ఆసక్తిగదా ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ చేసింది. ఇది చూసిన విజయ్ దేవరకొండ సైతం రష్మికకు రిప్లై ఇచ్చాడు. రస్సీలు అంటూ లవ్ సింబల్‌తో పాటు ఎంజాయ్ ది కింగ్‌డమ్ అని ట్వీట్ చేశాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు



సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.



## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం.మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

## 'కింగ్‌డమ్' సినిమాతో మీ మనసులో స్థానం సంపాదించుకుంటా



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న కింగ్ డమ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచారు మేకర్స్ .ఇందులో భాగంగా శనివారం (జులై 26) తిరుపతి వేదికగా కింగ్ డమ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ భాగ్యశ్రీతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకలో సందడి చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృత్షతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు. కాగా ప్రమోషన్లలో భాగంగా కింగ్ డమ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం (జూలై 28న) సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. . సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ సినిమాలో మరో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు. అనిరుధ్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి.



## 'మహావతార్ నరసింహ' థియేటర్స్ హౌస్‌ఫుల్?

మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రం ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్ (ఎమ్.సి.యు) పేరుతో తొలి చిత్రంగా జులై 25న విడులైంది. క్లీమ్ ప్రొడక్షన్స్, ప్రఖ్యాత హెూంబలే ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాలను పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద మెప్పిస్తుంది. చాలాచోట్ల థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అయతే, హరిహర వీరమల్లు వల్ల పెద్దగా ఈ చిత్రానికి థియేటర్స్ దొరకలేదు. కానీ, మొదటిరోజునే మంచి టాక్ రావడంతో మెల్లిగా బాక్సాఫీస్ వద్ద జోరందుకుంటుంది. యానిమేటెడ్ రూపంలో తెరకెక్కిన భారతీయ చిత్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కలెక్షన్స్ రావడం ఇదే మొదటిసారని సినిమా క్రిటిక్స్ చెబుతున్నారు. 'మహావతార్ నరసింహ' విడుదలైన మొదటిరోజు రూ. 1.75 కోట్ల నెట్ రాబట్టింది. రెండోరోజు రూ. 5.20 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 7 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇదే కలెక్షన్స్ గ్రాస్ పరంగా చూస్తే రూ. 10 కోట్ల వరకు రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే, నేడు ఆదివారం కావడంతో బుక్‌మైషోలో ఏకంగా 3 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. సినిమాకు మంచి టాక్ రావడంతో రోజురోజుకు టికెట్లు తెగడం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అన్న దానికి తాజా నిదర్శనం 'మహావతార్ నరసింహ'. నరసింహ స్వామి, భక్త ప్రహ్లాదుడు ఇతివృత్తాలతో ఇంతకుముందు చాలా చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి కూడా. అదే ఇతిహాసంతో యానిమేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే నమ్ముకొని ఈ చిత్రాన్ని రూపొందించారు.